| | | | | |
|---|---|---|---|---|
| Andhra Prabha | Page No: | 6 | Type: | Newspaper |
| | Page Name: | n.a. | Language: | Telugu |
| | Size: | 95 sq. cm | Circulation: | 125,000 |
| Hyderabad - May 08, 2018 | AVE: | INR 38,841 | Frequency: | Daily |

News monitored for: Lemon Tree Hotels
Title: Lemon Tree Hotels to expand

# విస్తరణ బాటలో లెమెన్‌ట్రీ

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** త్వరలో దేశవ్యాప్తంగా లెమన్ ట్రీ హోటల్ మేనేజ్‌మెంట్ వ్యాపారాన్ని విస్తరిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ విక్రమ్‌జిత్ సింగ్ తెలిపారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పర్యాటకులు, వీఐపీలకు ఆతిథ్యమిచ్చే హోటళ్ళను నెలకొల్పాలన్న లక్ష్యంతో ముందడుగు వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఇక్కడ బంజారాహిల్స్‌లో ఐదంతస్తులతో నూతనంగా నిర్మించిన లెమన్ ట్రీ నాలుగవ హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో హైదరాబాద్ నగరానికి ప్రాధాన్యత పెరుగుతోందని, ఫలితంగా ఇక్కడికి నిత్యం వేలాది సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని



తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వ అధికారులు, విదేశీ ప్రతినిధులు సైతం ఇక్కడ పర్యటిస్తున్నారని, వారికి అనుగుణంగా అత్యాధునిక సదుపాయాలతో హోటళ్ళను అందుబాటులోకి తీసుకురావడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్త హోటళ్ళ స్థాపనతో నిరుద్యోగులకు ఉపాధి కల్పనతో పాటు రాష్ట్ర ప్రతిష్ట పెరుగుతుందన్నారు. కొత్తగా నిర్మించిన లెమన్ ట్రీ హోటల్‌లో 1500 గదులు ఉన్నాయని, సృజనాత్మకమైన, స్ఫూర్తిదాయకమైన వాతావరణాన్ని ప్రతిబింబించే విధంగా తీర్చిదిద్దామని సంస్థ చైర్మన్ విక్రమ్‌జిత్ తెలిపారు.



© Andhra Prabha